# ప్రబోధ 17

చాతకము కోరునే వేళ చంద్రకాంతి
తుమ్మెదాశించు పూవును చెంత చేర
రోగి కాక్షించు నిత్యము రుచిర మందు
పర్తివాసుడు వాంఛించు భక్త పరుల

ప్రేమ స్వరూపులైన విద్యార్థులారా, అధ్యాపకులారా!

ఒక్కొక్క మానవుని యందు స్థూలము, సూక్ష్మము, కారణము అనే మూడు దేహములున్నవి. పవిత్రమైన ఆహారముతో స్థూలదేహమును, పవిత్రమైన కోరికల చేత సూక్ష్మ శరీరమైన మనస్సును, పవిత్రమైన తలంపుల చేత కారణదేహమైన అంతఃకరణము పవిత్రము గావించినప్పుడు అంతరాత్మ అనెడి దైవత్వమును వ్యక్తము చేసుకొనుటలో సాధ్యమవుతుంది. అప్పుడే మానవుడు పరిపూర్ణుడు కాగలడు. ప్రతి యువతి యువకుడు వ్యక్తిత్వము కోసమని నైతిక విద్యను తప్పని సరిగా అభ్యసించవలెను. నిజముగా మానవత్వము నవున్న దివ్యత్వమును గుర్తించటము ప్రధాన ధర్మము. వ్యక్తిత్వమును ప్రకటన చేయటమే ప్రధానమైన విధి. ప్రాచీనకాలమునందు విద్యార్థులు విద్యాదేవతయైన సరస్వతిని సత్ప్రవర్తన, సత్యము, సౌందర్యమును అనుగ్రహించమని ప్రార్థించెడివారు. సత్యము, సత్ప్రవర్తన యెచ్చట వుండునో అక్కడే సహజమైన సౌందర్యము పుట్టిపడుతుంది. వివేకము, యింద్రియనిగ్రహము ఒకనియమితమైన శిక్షణ మానవుని ప్రధానమైన లక్షణములు.

జీవిత యాత్రలో ప్రవర్తన నిమిత్తమై మానవుడు కొన్ని నియమములను ఎన్నుకుంటూవుంటాడు. వీటినే నైతిక నిబంధనలు అని చెప్పవచ్చును. నైతికమనగా పవిత్రము అనికూడను చెప్పవచ్చు. నిత అనే సంస్కృత శబ్దమునుండి నీతి అనే శబ్దము యేర్పడింది. ఈ నీతి అనగా క్రమమైన, మంచియైన ప్రవర్తన అని దీని అర్థము. క్రమముతో కూడిన మంచి ప్రవర్తనే నీతి యొక్క అంతరార్థము. నీతి మానవుని పవిత్రమైన, వున్నతమైన స్థానమునకు కొనిపోయే రాజ మార్గము. మానవుని యందు లేక సమాజమునందు, రాజ్యమునందు, వ్యక్తియందు నీతియెనాడు కోల్పోవునో ఆనాడు ఆరాజ్యము, ఆసమాజము, ఆవ్యక్తి కూడను పతనమై పోతాడు. కేవలము పతనమగుటయే కాక యెన్నో సంవత్సరములనుండి ఆర్జించిన నాగరికత కూడను పతనమై పోతుంది. నీతి లేక యున్న జాతి చెడును అన్నారు. మానవ జాతికి నీతియే ప్రాణము. ప్రాణమునకు నీతియే సారము. జీవితములో నీతియే సరైన ఆదర్శము. అట్టి నీతి

యీనాడు కోల్పోవుటము చేతనే మానవజాతి క్షీణించుచూ వున్నది.

'నీతి లేనివాడు కోతి కంటె పాడు' అని. కారణమేమనగా కోతి అనేక విధములుగా ఆదర్శము నిరూపిస్తూ వుండాది. ఒకానొక సమయములోపల డార్విన్ చెప్పాడు 'నేను లేక నీవు లేవు' అన్నాడు. కాని యిది సత్యమో అసత్యమో గుర్తించుట అసాధ్యము. కాని కోతి చెప్పే మాట యిది పరమ సత్యము. ఓ మానవుడా నేను లేక నీవు లేవు అని ఛాలెంజి చేసింది కోతి. నేనే నీ మనస్సు ఆకారము ధరించి వున్నాను అంది. తినిపించేది, నడిపించేది నేనే. జగత్తులోపల మురిపించేది నేనే. దైవాన్ని మరపించేది నేనే. అందుకోసమే మానవుని మనస్సు కోతి యని నా పేరు పెట్టుకున్నారు. నీకంటె నేను వుత్తముడిని అంది. నేను రామసేవ చేశాను. మీరు కామసేవ చేస్తున్నారు. నేను రామునికి దాసుడు కావటముచేత కాముడు నాకు దాసుడు అయ్యాడు. కాముడు రాక్షసుడు. రాముడు దేవుడు. లోకములో చెట్టు, పిట్ట, పడవ, పక్షి, ఉడుత మేమంతా రామసేవలో పాల్గొన్నాము. రామునికి సేవ చేశాము. మానవుడు యేమి చేశాడు. సీతమ్మను కొన్ని కష్టములకు గురి చేశాడు మానవుడు. తద్వారా రాముని అవస్థల పాలు గావించాడు. దేవునే బాధలు పెట్టే మానవుడు మానవులను బాధింపడా. అట్టి కామదాసుడైన మానవుడు రామదాసైన కోతికంటె అధికమెట్లా అవుతాడు? ఓ మానవుడా నాకైనా ఒక్క సమయములో స్థిరత్వము వున్నది. మీ మానవులకు క్షణమైన స్థిరత్వము లేదు. కనుకనే monkey is better than man అన్నారు. ఇట్టి మానవత లేనివాడు కోతికంటె హీనమనే సత్యాన్ని చక్కగా నిరూపిస్తూ వచ్చింది. ఏనాడు మనము నైతిక విలువలను అభివృద్ధి పరచుకొని మానవత్వాన్ని నిలబెట్టుకొని దైవత్వాన్ని వ్యక్తము చేసుకొందుమో ఆనాడే నిజమైన మానవత్వాన్ని వ్యక్తీకరించిన వారమవుతాము.

వ్యక్తి అనగా సంస్కృత పదమునందు పౌరుషము అని పేరు. పౌరుషమనగా, వ్యక్తి అనగా సామాన్యమైన పదముగా మనము భావిస్తున్నాము. కాదు, కాదు. పౌరుషమైన పురుషునికి మాత్రమే వ్యక్తి అనేది సార్థక నామము. నీతి నిజాయతీలతోకూడి ప్రవర్తించినటువంటి, సత్ప్రవర్తనతో కూడిన మానవత్వమునకే వ్యక్తిత్వమనేది సార్థక నామము. దీనినే యింగ్లీషు పదము లోపల Person అని చెబుతూ వచ్చారు. ఈ Person అనే పదము రోమను భాషలోని Persona అనే శబ్దమునుండి వచ్చినది. Persona అనగా దైవాంశమని అర్థము. గుప్తమై, అవ్యక్తమై, మానవునియందు వుండిన దైవత్వాన్ని యే వ్యక్తి వ్యక్తము చేసుకొనునో అట్టివానికే వ్యక్తి అని సార్థక నామము. ప్రతి మానవుని యందు కూడను దైవాంశ వున్నది. కాని అందరు దీనిని వ్యక్తము గావించుకోటంలేదు. అందరూ దీనిని అర్థము చేసుకోటం లేదు. అట్టి అర్థము చేసుకొనక వ్యక్తము గావించుకోలేని మానవునికి వ్యక్తి అని పేరు పెట్టుకోటం నిరర్థకము. కనుక ప్రతి మానవుడు కూడను తనయందు గోప్యముగా, గుప్తము

గా వుండిన దివ్యత్వాన్ని యే మానవుడు వ్యక్తీకరింప జేసుకొనునో వాడే నిజమైన వ్యక్తి. ఇది కేవలము నీతి నిజాయితీల తోనే మనకు లభిస్తుంది. సత్ప్రవర్తన యొక్క ఆదర్శము తోనే యిది ప్రకాశిస్తుంది. సత్ప్రవర్తనలు లేక సదాలోచనలు లేక సచ్చింతనలు లేక దివ్యత్వమనే వ్యక్తిత్వము యేనాటికి మనకు ప్రకటితము కాదు. ఏకత్వమనే నిత్యత్వాన్ని మనము అనుభవించుటకు ప్రయత్నించాలి. ఇట్టిది మనయొక్క సమత్వము. ఒక గూటిలోని గువ్వలమనే భావముగా తీసుకోవాలి. ఒక్క తీగలోని పువ్వులమని చింతించాలి. ఒక్కతల్లి పిల్లలమని భావించాలి. ఒక్క జాతి పౌరులమని భావించాలి.

ఒక్క గూటిలోని గువ్వలం
ఒక్క తీగలోని పువ్వులం
ఒకే తల్లి పిల్లలం
ఒకే జాతి పౌరలం

అనేదే భారతీయుల గౌరవమని మనము విశ్వసించాలి. కనుకనే సర్వజన హితమే భారతీయుల మతము. సర్వజన హితమే మన భారతీయ సంస్కృతి. ఇట్టి సంస్కృతి యొక్క విలువలను మనము యేనాడు గుర్తింతుమో ఆనాడే మానవత్వము కూడను సార్థకత నొందుతుంది.

మను శాస్త్రమునందు చెడు కార్యములనేవి పితికిన తక్షణామే పాలిచ్చేగోవు కాదన్నారు. చెడ్డవిషయాలుగాని, మంచి విషయాలుగాని, చెడు ప్రవర్తనగాని, మంచిప్రవర్తనగాని భూమిలో నాటిన విత్తనముల వంటివి అన్నారు. భూమిలో నాటిన తక్షణమే అది మొలకగా రాదు. భూమిలో నాటిన విత్తనము తన దేహము ధ్వంసము చేసుకొని తదుపరి మొక్కగా బయలుదేరి తరువాత వృక్షముగా వచ్చి ఆ తరువాతనే ఫలము నందిస్తున్నది. కనుక మనము చెడు కార్యము చేసిన తక్షణమే దాని ఫలితము రాలేదే అని మనము హాస్యాస్పదము గావించరాదు. అలక్ష్యముగా వుండరాదు. కొంతకాలమును తీసుకుంటుంది. తదుపరి మంచి చెడ్డల యొక్క ఫలితము మానవున కందిస్తుంది. మనసులోని భావము మంచిదైనప్పుడు దాని యొక్క ఫలితము కూడను మంచిదిగానే వుంటుంది. మనసులోని భావము చెడ్డదైనప్పుడు యీ ఫలితమునందు కూడను మాలిన్యమేర్పడుతుంది. కనుక మన సంకల్పముల యొక్క ప్రతిఫలమే యీ యొక్క అనుభవించే సుఖదుఃఖములు.

ప్రపంచమునందు ఏ దేశమునందైనప్పటికి ఆ దేశము యొక్క సంస్కృతిని, ఆ దేశము యొక్క విలువను, ఆ దేశము యొక్క దేశకాల పాత్రప్రభావము అనుసరించి యే అన్ని కర్తవ్యాలు జరుగుతూ వుంటాయి. ఒక దేశము

యొక్క సంస్కృతి, ఒక దేశము యొక్క విలువ, ఒక దేశము యొక్క పద్ధతులు మరొక దేశమునకు విరుద్ధముగా వుంటుంటాయి. అదేవిధముగనే అమెరికా యొక్క మేనే జ్‌మెంటు ఒక పద్ధతిలో నడుస్తూ వుంటుంది. జపాన్ యొక్క మేనేజ్‌మెంటు మరొ క పద్ధతిలో నడుస్తూ వుంటుంది. ఇంగ్లాండు యొక్క మేనేజ్‌మెంటు యింకొక పద్ధతి లో నడుస్తుంది. ఒక చిన్న ఉదాహరణము. అమెరికా యొక్క మేనేజ్‌మెంటు కేవలము ఒక అహంకారముతో కాని లేక అనుకరణతో గాని కూడి వుంటున్నది. ఇది కాంపిటీషన్ తో కూడను కూడి వుంటున్నది. అట్టి అమెరికా యొక్క మేనేజ్‌మెంటును భారతదేశమం దు అభివృద్ధి గావించటానికి యేమాత్రము అవకాశము వుండదు. ఆదేశము నందు వస్తువు యొక్క అధిక ఉత్పత్తిని ఆశిస్తుంటారు. అంతేకాదు. ఎక్కువ పదార్థము అమ్మబడుతూ అందులో ఎక్కువ ధనమును ఆర్జించాలని వారి ఆశ. ఆదేశము యొక్క మేనేజ్‌మెంటును బట్టి వర్కర్సును నిర్దాక్షిణ్యముగా శిక్షిస్తుంటారు. వారికి అవసరమైనప్పుడు వారిని తీసుకోటము వారికి అవసరము లేనప్పుడు నిర్దాక్షిణ్యముగా వెనుకకు పంపటము అమెరికా మేనేజ్‌మెంటు లో ప్రధానమైనది. అక్కడ మానవతా విలువలనేవి శూన్యము. కేవలము మనీ వ్యాల్యూనే వారు లక్ష్యము నందుంచు కుంటారు. భారతీయులు అమెరికన్ మేనేజ్‌మెంటును అనుసరించ టము చేత కొన్ని విధములైన ఫలితములు అందుకోలేక పోతున్నారు. భారతదేశములో అమెరికన్ మేనేజ్‌మెంటు పద్ధతులు యెక్కువ success కాలేదు. ఇంక జపాన్ వుంటుందది ఈ జపాన్ యొక్క సంస్కృతిని అనుసరించి కొంతవరకును వారు వర్కర్సుకు తగిన స్వాతం త్ర్యము యిస్తూ వుంటారు. ఈ మేనేజర్సును, వర్కర్సును సంబంధ బాంధవ్యము చాలా గాఢ ముగా వుంటుంది. కనుకనే జపాన్ లోపల strikes అనేవి యెక్కడా కన్పించవు. ఇంతే కాక వారు ఎప్పుడో ఒక తూరి strike అని అనుకుంటే ఆనాడు యీ యొక్క work shop నుగాని, factory నిగాని వారు వదలి పోరు. ఆనాడు అధికముగా పని చేస్తారు. ఇది వాళ్ల పద్ధ తి. ఇలాంటి సమాన భావము వుండటం చేతనే జపాన్ యొక్క మేనేజ్‌మెంటు కొంతవర కును అభివృద్ధి చెందుతూ వుంటున్నది. ఇవి కేవలము ఆయా దేశములకు మాత్రమే యీ విధమైన ఫలితములు అన్వయముతూ వుంటాయి.

ప్రతి దేశమునందు కూడను statistics, Accounts, management production యివి సమానంగానే వుంటుంటాయి. అమెరికా దేశము, జపాన్ దేశము, యింగ్లాండు దేశము అన్నింటి యందును యీ నాలుగు కూడను సమానము గా వుంటుంటాయి. కాని ఆ దేశము లోపల, ఆ దేశము యొక్క సంస్కృతికి, విలువలకు ఎక్కువ అవకాశము అందించటం లేదు. కానీ యీనాడు మన Institute లో దానికి

ప్రత్యేకమైన కొన్ని విలువలను, సంస్కృతులను అభివృద్ధి గావించి నియమిస్తూ వున్నాము. ఇందులో ప్రధానమైనవి Indian ethos and values. Indian Economic development అంతే కాకుండా Personal management, organisation of values అంతే కాదు organisation behaviour కూడా వుంటుండాది. Personal development వుంటుండాది. Human values కూడా వుంటుండాది. మన Institute లో MBA లోపల ప్రత్యేకముగా ప్రతి Semester నందు కూడను Human Values, Indian ethos and Values యివి ప్రత్యేకమైన రీతిగా వుంటుంటాయి. ఇంతే కాకుండా computer ని ఏవిధముగా వినియోగించుకోవాలనే విధానాన్ని కూడా తెల్పుతుంది. Practical management కూడను యిందులో ప్రధానముగా వుంటుండాది. కనుక మనము యీ Indian ethos and values అంది చాలా లక్ష్యములో వుంచుకోవాలి. ఇంతవరకు భారతదేశములో ప్రారంభించిన MBA కోర్సులలో యివి యేమాత్రము లేవు. ఇందులో వర్కర్సు ఒక తల్లి బిడ్డలవలె అన్యోన్యముగా ఒకరికొకరు కలిసిమెలిసి సహన భావముతో జీవించటానికి మనయొక్క Indian ethos ప్రధానమైనది. ప్రార్థన. Prayer, common prayer, silent prayer, ఈ ఫ్యాక్టరీస్ ప్రారంభమయ్యేందుకు ముందుగా ప్రతి ఒక్కరు కూడను నిల్చొని silent గా ప్రార్థన చేసినప్పుడు, ఆనాడు వారి హృదయం ఎంతో వుల్లాసముగాను యింటియందు, వంటియందు, ఆ ఫ్యాక్టరీయందు ఆనందాన్ని అనుభవించటానికి అవకాశము వుంటుంది.

కానీ యీనాడు ప్రపంచములో వున్న MBA లు అన్నీ అనుకరణగా జరుగుతున్నాయి. ఏ దేశము యొక్క management ను కాని మరొక దేశము యిమిటేషన్ చేయుటంలో అర్థము లేదు. ఈ విధముగా చేయుటము చేతనే అధిక ధన వ్యయము, కాలవ్యర్థము, కొన్ని విధములైన కలహములకు కూడను కారణమవుతున్నది. యిమిటేషన్ అనేది హ్యూమన్ వ్యాల్యూ కాదు. Creation is human value. తనయొక్క దివ్యమైన భావముల చేతను, సత్యమైన గుణముల చేతను తనయందున్న సమతత్వమును, పవిత్రతను అభివృద్ధి పరచుకోవాలి. ఒక్కొక్క దేశము యొక్క పద్ధతులు ఒక్కొక్కటిగా వుండవచ్చును. ఆ దేశమునకు అది మంచిదిగా వుండవచ్చును. కానీ వారు మంచిదని చెప్పారని దానిని మనము blind గా అనుకరించకూడదు. కనుక దేశకాల పాత్ర ప్రభావాలను కూడా మనము గుర్తించుకోవాలి. మన సంస్కృతి వేరు. మన విలువలు వేరు. వారి సంస్కృతి వేరు వారి విలువలు వేరు. కనుక వేరువేరుగా వుండిన సంస్కృతులకు వేరువేరుగా వుండిన విలువలు యేమాత్రము కలియుటకు వీలుకాదు.

అవిధమైన కలయిక చేరెనా కొంతవరకు వీడు భ్రష్టుడు కావటానికి అవకాశము వుంటుండాది.

ఒక చిన్న కధ. ఒక గ్రామములోపల మంచి పెద్ద బజారునందు ఒక పండ్ల అంగడి పెట్టుకొని అతడు దానిపైన రాసుకున్నాడు. ఇచ్చట మంచి పండ్లు అమ్మబడును అని వ్రాసుకున్నాడు. అందరూ బోర్డు చూస్తూ వచ్చారు. అందులో ఒక తెలివి తేటలు వుండిన వాడు ఆబోర్డు దగ్గరకు వచ్చాడు. ఎవరిదయా యీబోర్డు ఎవరు వ్రాసారు అని ప్రశ్నించాడు. అర్ధము లేని పదములుగా వుంటున్నాయే యిందులో అన్నాడు. ఇచ్చట అని అందరికి తెలుసు ఇచ్చట అని ఎందుకు వ్రాయాలా ఇచ్చట అనే పదము తీసి వేయమన్నాడు. ఈ షాపువాడు కొంచెము యోచించాడు అవును నిజమే అన్నాడు. ఒక పెయింటరును పిలిపించి దానిని తుడింపించేశాడు. ఇంక మిగిలినది యిది. మంచి పండ్లు అమ్మబడును. మూడు పదములు మాత్రమే వున్నాయి. రెండవరోజు యింకెవరో వచ్చి ఏమిటయ్యా కొనేవారిని అవమానము చేయుటానికా యీ బోర్డు పెట్టుకున్నారు. మంచి చెడ్డ కొనేవారికి తెలీదా. నువ్వు ఎందుకు మంచి పండ్లు అని రాయాలి యీమంచిని తీసివేయమన్నాడు. కొనే వారికి మంచీ చెడ్డ తెలీదా వారే select చేసుకుంటారు నీవు మంచి అని ఎందుకు రాయాలి. కాబట్టి నీవు కొనేవారిని కించపరుస్తున్నావు దానిని తీసివేయమన్నాడు. సరే యీపండ్లు అమ్మేవాడు యోచన చేసుకున్నాడు. నిజమే. పెయింటరును పిలిచి యీపదము తీసేయించాడు. ఇంక పండ్లు అమ్మబడును అని రెండు పదము లున్నాయి. మూడవ రోజు యింకొకడు వచ్చాడు. ఇవి పండ్లు అని మాకు తెలీదా యింక టెంకాయలనుకున్నావా, వంకాయలనుకున్నావా మాకు పండ్లు అని తెలుసు కనుక యీ పండ్లు అని ఎందుకు పెట్టుకున్నావు. దానిని తీసివేయమన్నాడు. ఈ అంగడివాడు చక్కగా యోచించాడు. సరే పెయింటరును పిలిపించాడు. దానిని కూడా తుడిపించేశాడు. ఇంక వుండేది అమ్మబడును. ఇంకొకడు వచ్చాడు. ఏమిటయ్యా యీ బోర్డు అమ్ముతున్నారా? ఏమిటి అమ్మబడును దేనిని అమ్ముతున్నారు? ఏమి అర్ధము లేని బోర్డు పెట్టుకున్నావా తీసివేయి అన్నాడు. సరే పెయింటరును పిలిపించాడు. దానిని కూడను తుడిపించేశాడు. వట్టి బోర్డు వుంది. సరే మూడవరోజు యింకొకరు వచ్చి బోర్డు ఎందుకు పెట్టుకున్నావు యేమి లేకుండా అందులో యే పదము లేదు. ఏమి చేస్తున్నదో లేదు ఈ బోర్డు ఎందుకు అన్నాడు. దానిని కూడ తీసి లోపల పెట్టాడు. యింక నాల్గవ దినము ఆ పెయింటరు వచ్చాడు. సార్ యీ పేర్లంతా తుడిచి వేసినందుకు బిల్లు యింతైంది అన్నాడు. అప్పుడు అంగడి వాడు అనుకుంటున్నాడుట నేను పిచ్చి పిచ్చిగా వాళ్లను వీళ్లను అనుసరించటం చేత నాబోర్డు పోయింది. నాపేరు పోయింది. నాకు నష్టము కలిగింది.

ఇది నేను చేసిన విషయము అని వాడు విచారించాడుటు. యీనాడు మన బిజినెస్ మేనేజ్ మెంటు కూడా యిట్లా వుంటుండాది. ఒక్కొక్క దేశము వాళ్ళు ఒక్కొక్కటి చెప్పటం వలన దానిని తీసేసి తరువాత అన్నీ తీసి వేసి మన భారత దేశము దివాలా యెత్తటానికి ప్రయత్నించింది. మన దాన్ని మనము మరచిపోతున్నాము. బయట దాన్ని అనుకరించటం చేతనే imitation, imitation మన దేశము అన్నివిధముల దురవస్థల పాలు చేసుకుంటు న్నాము.

ప్రాచీన కాలమునందు గ్రీసుదేశము లోపల Spartan అనే రాజు తాను రాజ్యచట్టాన్ని చక్కగా నిర్ణయించుకోటానికి ప్రయత్నించాడు. అతనికి గురువు వుండేవాడు. గురువు యొక్క ఆజ్ఞను శిరసా వహించి ఏవే దేశముల లోపల ఏవే విధమైన నిబంధనల చేత రాజ్యమును పాలిస్తున్నారో చూచుకొని రావాలని permission తీసుకు న్నాడు. ఆశియా దేశాలన్ని తిరిగాడు. కట్టకడపటికి భారత దేశమునకు వచ్చాడు. భారత దేశములో వున్న విద్యావిధానాన్ని చక్కగా గుర్తించాడు. ఆనాడు పెద్దపెద్ద యూనివర్సిటీలు లేవు. ఆనాడు అడవుల లోపల ఏదో ఒక మహనీయుడు ఒక పది మంది పిల్లలను పెట్టు కొని వారికి బోధిస్తూ అదే ఒక పెద్ద university. ఒక్కొక్క ఋషి యొక్క గృహము ఒక university. పెద్దపెద్ద భవనములు పెద్దపెద్ద ఆడిటోరియములు యీవిధమైన అనుకూలములు వారికి యేమాత్రము లేవు. ఒక్కొక్క సమయము లోపల చెట్టు క్రిందనే పిల్లలను కూర్చోపెట్టుకొని వాళ్ళకు పాఠములు నేర్పే విధానాన్ని గుర్తించారు. ఎన్ని కష్టములకైనా ఎన్ని నష్టములకైనా, ఎన్ని అనానుకూలములకైనా వారు సహించి భరించి గురువును వరించుతూ వచ్చారు. టీచర్సు నుండిగానీ, పిల్లలనుండిగానీ యేవిధమైన కంప్లైట్లు లేవు. ఈ గురువుల దగ్గర శిష్యులు యేవిధముగా మెలుగుతున్నారు. గురువులు శిష్యులకు యేవిధముగా శిక్షణ యిస్తున్నారు యీరెండింటిని గుర్తించాడు. కొంతమంది విద్యావంతులతో కూడను తాను యింటర్వ్యూ తీసుకున్నాడు. వీటిని అర్థము చేసుకున్నాడు. భారతీయుల యొక్క విద్య కేవలము నీతి నిజాయతీలతో కూడిన విద్య అని తాను అర్థము చేసుకున్నాడు ఇందులో కొన్ని విధములైన వేదాంత గ్రంథములంతా తాను పఠించాడు. ఉపనిషత్తులందు సత్యమే విజయాన్ని సాధిస్తుందని వుంది. భగవద్గీత యందు సత్యంనాస్తి పరో ధర్మః. సర్వ ధర్మములకు సత్యమే ఒక పునాది అని నిర్ణయించుకున్నాడు. సత్యవంతుడు మాత్రమే యీ జగత్తును ఉన్నత స్థితికి తేగలడు అని దీనిని బైబులులో చూచాడు. బోధ, సుని యీరెండింటి యొక్క చేరిక చేతనే మానవుడు దివ్యమైన తత్వాన్ని అనుభవిస్తాడు. సత్యమైన మాట చేత సత్ప్రవర్తన చేత నిజమైన మానవుడు కాగలడనే సత్యాన్ని ఖురాన్ లో చూచాడు.

521088608

స్త్రీకాని పురుషుడు కాని కర్మవిశ్వాసమును అభివృద్ధి పరచుకోవాలి. కర్మయే నాకర్తవ్యమనే విశ్వాసాన్ని అభివృద్ధి పరచుకోవాలి. కనుక కర్మను కర్తవ్యముగా భావించినవాడే మానవుడు. అనేది Buddhist దృష్టితో చూచాడు. అన్నింటియందు వున్న సమన్వయాన్ని తాను గుర్తించటానికి ప్రయత్నించాడు. కనుక భారతీయుల యొక్క నీతి నిజాయితీలోనే సర్వసమన్వయము యిమిడి వుందని తాను అర్థము చేసుకున్నాడు. కనుక భారతీయుల యొక్క నైతిక విలువలను గ్రీసు లోపల ప్రారంభించాలి అని ప్రయత్నము చేశాడు. కనుక గ్రీసువారు భారతదేశమును అనుకరించటానికి ప్రయత్నం చేశారు. అలగ్జాండరు కూడను భారతదేశమునను గురువు యొక్క ఆజ్ఞను శిరసావహించి రావటము చేత భగవద్గీత, గంగాజలము, భారతదేశము యొక్క మట్టిని, మహాభారతమును తీసుకొని వెళ్లాడు. ఇట్టి పవిత్రమైనవంతా భారతదేశమందు వుండినప్పటికి, నిజముగా దీపమునకు క్రింద నీడ వుండినట్లుగా మనము యీ చీకటిలో పడి పరుల యొక్క దాని నంతా కూడను భ్రమించి దానిని మనము ఆశ్రయించటము చేతనే మన బ్రతుకు యీవిధముగా తెల్లవారిపోతున్నది.

ఈ మేనేజ్‌మెంటు లోపల భారతీయ ethics and values చాలా అవసరమైనది. నీతి నిజాయితీలలో మనము సాధించిన ధనముగాని, కీర్తిగాని, గౌరవముగాని, యశస్సుగాని, శాశ్వతముగా నిలుస్తుంది. అవినీతి మార్గములో, అసత్యమార్గములో, అక్రమ మార్గములో సంపాయిస్తున్నారు ధనము. కాని అది ఏనాటికి సత్యమార్గమును నిరూపించలేదు. అది సుఖశాంతులను అనుభవింపలేదు. గౌరవ మర్యాదలను అందించలేదు. ఈనాడు Business communication యెక్కువగా వుంటున్నాది. యీ communication ఎంతవరకో అంతవరకు వుండాలి. కాని మితిమీరి పోవటం చేత దేశము స్థితిగతులను కోల్పోతున్నది. చిన్న ఉదాహరణము. ఈనాడు మన communi-cation చాలా వుండటం చేత మన బెంగుళూరులో యేదైనా చిన్న అల్లరి జరిగిందనుకోండి, ఒక students వల్ల, ఒక factory లోపల ఒక strike జరిగింది. ఈ కమ్యూనికేషన్‌లన్నీ అధికముగా వుండటం చేత next minute Delhi, Punjab యీ అన్నింటికి చేరిపోతుంది. ఒక్క దినము లోపలనే ప్రపంచము అంతా కూడను అల్లర్లు ప్రారంభమవుతాయి. కనుక యీ communication అనేదాని ద్వారా మంచి కంటె చెడ్డనే ఎక్కువ జరుగుతున్నాది కాని మంచి చాలా తక్కువగా వుంది. కనుక మనము ఎక్కువ ఆశలు పడి, ఎక్కువ అభివృద్ధి చేసుకోవాలని యీ money lots ను develop చేయటానికి మనము ప్రయత్నము చేస్తున్నాము. మన భారత దేశములోపల యీ మేనేజ్‌మెంటు, ఆమేనేజ్‌మెంటు యిది కాదు మనకు కావలసినది. Man management కావాలి. Man

management వున్నప్పుడే యిది సక్రమముగా జరిగి పోతుంది. దీనికి సరైన మానవత్వాన్ని పెంచుకోవాలి మనము. The proper study of mankind is man అన్నారు. ఏమిటి యీ proper study - Thoughts, words, deed మనస్సు మాట పని ఒక్కటి కావాలి. ఇదే మానవుని యొక్క ప్రధానమైన గుణము. ఈ నాడు మానవుడు ఆశించవలసినది యిదియే. మనము గోడలపైన వ్రాసే రాతలు, ప్లాట్ ఫారం పైన కూసే కూతలు, యీ పేపర్లో వేసే వ్యాసాలు యివికాదు మనకు కావలసినవి. నీతి నిజాయితీలు కలిగిన నేతలు మనకు కావాలి. ఇదే మేనేజ్ మెంటుకు సరైన విలువ. ఈ మేనేజ్ మెంటు వ్యాల్యూ అనేది మన సంస్కృతి పైనే ఆధార పడాలి. మన విలువలనే ఆధారంగా చేసుకోవాలి. మన విలువలను, మన సంస్కృతిని విచ్ఛిన్నం చేసుకొని ఏదో ఒకదానిని మనము అనుసరిస్తున్నామంటే యిది ఏనాటికైనా మనకి ప్రమాదమే. కనుక మనము యీనాడు Production management తోపాటు Finance management తోపాటు Individual management కూడను అభివృద్ధి గావించుకోవాలి. Indian ethos and values అనేది ఒక పాత్రవంటిది. ఇప్పుడు నేను చెప్పిన మేనేజ్ మెంటులంతా కూడను పదార్థముల వంటివి. పదార్థములు ఎన్ని produce చేసి యేమి ప్రయోజనము. ఎక్కువ production కావాలని ఆశిస్తున్నాము కానీ దాని విలువ యీ సమాజములో వున్నదా? దాని వినియోగము యీ సమాజములో వున్నదా దానితో వుపయోగము వున్నదా అనే విషయము కూడ మనము గుర్తించాలి. పాత్రను చిన్నదిగా పెట్టుకొని దండిగా నారును కావాలనుకుంటే ఎట్లా చిక్కుతాయి. నీకు ఎక్కువ పంటలు కావాలనుకుంటే నీ పాత్రను పెద్దదిగా చేసుకో. పాత్రను చిన్నదిగా పెట్టుకొని ఎక్కువగా పంటలు కావాలంటే అది లభించుటము సాధ్యము కాదు. ఒక వేళ లభించినా అది క్రింద పడిపోతుంది. అబ్బదు. కనుక యీనాడు మనము పాత్రను అభివృద్ధి గావించుకోవాలి. మన హృదయము విశాలము చేసుకోవాలి. ఇది ప్రధానమైనది. దైవత్వమును మరచకుండ పెట్టుకోవాలి. మానవత్వమునకు సరైన ఆధారము.

ప్రతి పని యందు ప్రార్థన అనేది ప్రధానముగా, తప్పని సరిగా వుంటుండాలి. ఈ ప్రార్థన హృదయమును పరిశుద్ధము చేస్తుంది. దుర్భావములు దూరము చేస్తుంది. ఆనందాన్ని పెంపొందిస్తుంది. మన శరీర బలాన్ని కూడను చేకూరుస్తుంది. అప్పుడే మనము సర్వవిధములైన రీతుల్లో కూడను కార్యసాఫల్యమును మనము సాధించగలము. నిరుత్సాహము తో వున్న మానవుడు, నిశ్శక్తి తో వున్న మానవుడు ఎట్టి కార్యాన్ని కూడను సాధించలేరు. కనుక మానవునకు రెండే రెండు నేత్రములు అవే నీతి, నిజాయితీ. ఈ రెండింటిని ఏకము చెయ్యాలి. ఈ వైపున ఒక కన్ను, యీ వైపున ఒక కన్ను

చూస్తుందా? రెండు కన్నులు చేరి ఒక వస్తువును చూస్తున్నాయి. కనుక నైతిక మార్గము వుండినంత మాత్రమున ప్రయోజనము లేదు. నైతికము తో పాటు ఆధ్యాత్మికము కూడా వుండాలి. ఇప్పుడు యీ మైక్ చాలా condition లోనే వుంటుండాది. ఈ condition లో వుండినంత మాత్రమున ప్రయోజనము లేదు. దీనికి current రావాలి. లేకపోతే ప్రయోజనము వుండదు. current వుంది కానీ mike condition లో లేదు. అప్పుడు నేను మాట్లాడి కూడను మీకేమి వినిపించదు. కనుక యీ నెగిటివ్ ఆపాజిటివ్ రెండు కూడను సరైన స్థితిలో వుంటుండాలి. నైతిక విలువ నెగిటివ్, ఆధ్యాత్మిక విలువ పాజిటివ్. ఈ రెండూ చేరినప్పుడే మన జీవితము పూర్ణవంతమవుతుంది.

ఈ ప్రపంచములో యెన్నో MBA లంతా కూడను స్థాపించారు. యీ MBA ల యొక్క అర్థాలు కూడను వేరు వేరుగా వుంటున్నాయి. మన యొక్క సిలబస్ కు, మన యొక్క విలువలకు, మన యొక్క సంస్కృతికి MBA అనేది Master Business Administration అంటారు. యిది దానికి సరైన పేరు కాదు. కొన్ని కొన్ని చోట్ల MMS అని పెట్టారు. Master Management Science అన్నారు. కాని యిది మూడు కూడను MMM గానే వుండాలి. Master Management of Man. ఇది సరియైనదిగా వుంటుంది. అప్పుడే యీ జగత్తులో యే విధమైన వ్యాపారము జరిగినప్పటికీని, ఏవిధమైన వస్తువులు వుత్పత్తి జరగవలసినప్పటికి మనము sincere గా హృదయపూర్వకముగా నీతి నిజాయతీలతో దీనిని అభివృద్ధి గావించి భారత దేశము యొక్క కీర్తిని జగత్వ్యాప్తము గావించి యీ విద్యార్థులు సమాజమునకు తగినంత వుపకారము గావించాలని నేను ఆశిస్తూ నా యొక్క ప్రసంగాన్ని విరమిస్తున్నాను.

ఇప్పుడు Management విద్యార్థులందరు కూడను అప్పుడప్పుడు వారికేదైనా సందేహాలు వచ్చినప్పుడు, ఏ దేశము యొక్క management అయినా గానీ, ప్రపంచములో ఎన్నో దేశము లుంటున్నాయి. ఒకటి కాదు రెండు కాదు కొన్ని వేల దేశములున్నాయి. చిన్నవి పెద్దవి అంతా చేరితే యిందులో ప్రధానమైన 200 దేశములుంటున్నాయి. యీ దేశముల యొక్క ఏ management అయినా సరే నన్ను అడగండి నేను చెప్తుంటాను. వారమునకు ఒక్కపర్యాయమైనా Sunday కలిస్తే యీ మేనేజ్మెంటులో వచ్చే యీ Human Values, యీ ethics యే విధముగా వుంటాయని ప్రశ్నిస్తే చక్కగా మీకు అరటి పండు వలిచి అందిచ్చినట్టు నేను సులభముగా అందిచ్చి మీ సమస్యలను దూరము చేస్తాను. మీరు అనుకోవచ్చును స్వామికి యీ management విషయాలు ఎట్లా తెలుస్తుంది. ఒక ఆధ్యాత్మికము కదా అనికొని. ఒక్కటి కాదు awareness is SAI. అన్ని తెలిసినదే Divinity

521088611

దాని వల్లనే యిన్ని లక్షల మంది యిన్ని దేశముల వారు యిక్కడకు రావటానికి. వారికేమి ఉద్యోగాలు లేవా వారందరికంటె ఎక్కువ తెలిసిన తత్వము కనుకనే యిక్కడ ప్రవేశిస్తున్నారు. నైతిక, భౌతిక, ధార్మిక ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, లౌకిక అన్నింటి యందు కూడను సరైన system ను మనము అభివృద్ధి పరచుకోవాలి. మానవత్వము ఎప్పుడూ balance పైన ఆధారపడి వుంటుంది. ఆ balance వుండినప్పుడే వాడు perfect man. ఈ balance అటూ యిటూ యేమైనా అయిపోయిందా వాడు monkey కావచ్చును యియే విధముగానైనా కావచ్చును. ఇప్పుడు balance తప్పిపోటానికి కారణం యేమిటి? Knowledge కావలసినంత వుంటుండాది పిల్లలో, Knowledge కి తక్కువ లేదు. కాని వారిలో యీ balance లేక పోవటం వుంటుండాది. ఈ balance ఎప్పుడు చక్కగా వుండటానికి వీలవుతుంది. మన Knowledge ని skill చేస్తే balance సరిగా వుంటుంది. కాని యీ పిచ్చిపిల్లలు skill చేయటంలేదు. Knowledge ని kill చేస్తున్నారు. దానివలనే balance పోతుండాది. skill చేయటమంటే యేమిటి? పిచ్చి పిచ్చి మార్గములో దానిని ప్రవేశపెడుతున్నారు. nervous path లో ప్రయాణమవుతున్నారు. కేవలము స్వార్థము, స్వప్రయోజనము కోసమని యీ Knowledge ని వుపయోగపెడుతున్నారు. విశాలమైన దేశము కోసమని, విశాలమైన సమాజము కోసమని యీ Knowledge ని ప్రవేశపెట్టినప్పుడు చక్కని balance గా వుంటుంటాది. ఈ నేను, నాది అనే అభిమానము క్రమక్రమేణా కొంచెం తగ్గించుకొని మనది మనవారు అనేది మనము అభివృద్ధి పరచుకోవాలి. మన మానవత్వము I లో start చేసి we లో end కావాలి. కాని యింతవరకు I, I, అనే పోతుంటే యింక యెక్కడ వస్తుంది. eye కూడా పోతుంది. we అనేది లేకపోతే జీవితము వ్యర్థమై పోతుంది. కనుక అందరూ ఒక్కటే అనే సమత్వము మనము పెంచుకోవాలి. ఇదే సమ సమాజము, నవ సమాజము అని అనిపించుకుంటుంది. నవ సమాజము అంటున్నారు ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. సమ సమాజము అంటున్నారు ఒకరికొకరు చంపుకుంటున్నారు. ఈ కొట్టుకోటం, చంపుకోటం సమ సమాజమవుతుందా. కానేకాదు. ఒకరికొకరు రక్షించుకోవాలి. ఒకరికొకరు సహాయంగా వుండాలి. ఒకరికొకరు సానుభూతిని చూపాలి. ఇది నిజమైన సమ సమాజము. ఈ సమ సమాజము ఒక ప్రార్థన యందు మాత్రమే అభివృద్ధి గాంచుతుంది.